తూర్పుపల్లిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

అన్ని గ్రామాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం

● ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ రూరల్, మే12: అన్ని గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తూర్పుపల్లి నుంచి కొమ్మేపల్లి వరకు రూ.2.70 కోట్లతో, మహబూబ్‌నగర్ జాతీయ రహదారి నుంచి దౌరాజ్‌తండా వరకు రూ.1.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జమునా మాధవరెడ్డి, ఎంపీడీఓ డానియల్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సీపీఐ నాయకులు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు ధనలక్ష్మీ బాలనారాయణ, నాయకులు పాల్గొన్నారు.


బీఎస్ఎఫ్ జవాన్ మహేశ్, అతడి తల్లిదండ్రులను సన్మానిస్తున్న గ్రామస్తులు

విధులకు వెళ్తున్న బీఎస్ఎఫ్ జవాన్‌కు సన్మానం

త్రిపురారం, మే 12: మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పొలిశెట్టి మహేశ్ సెలవుల్లో ఇంటికి రాగా భారత్, పాక్ యుద్ధం కారణంగా ఉన్నతాధికారుల నుంచి పిలుపు వచ్చింది. దాంతో అతను జమ్ము కశ్మీర్‌కు వెళ్తున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో నిత్య జాతీయ గీతాలాపన కమిటీ, గ్రామస్తులు మహేశ్‌తోపాటు ఆయన తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనగణమణ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బైరం శ్రీను, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, డైరెక్టర్ అనుముల వెంకట్‌రెడ్డి, నగిరె వెంకన్న, షేక్ దస్తగిరి, కటకం మల్లికార్జున్, శేఖర్ పాల్గొన్నారు.

దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం పోరాటాలు

● సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

చండూరు,మే 12: దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నదని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం సీపీఐ చండూరు మండల మహాసభ మండలంలోని దోనిపాముల గ్రామంలో జరిగింది. సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైనా పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు జరిగేలా పాలన సాగిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల కమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండించారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తేనే శాంతి నెలకొంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సతీశ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ మాదగోని విజయలక్ష్మి, పార్టీ సహాయ కార్యదర్శి యాదయ్య, నాయకులు పాల్గొన్నారు.

అవసరం మేరకు యూరియా వాడి ఖర్చు తగ్గించాలి

● డాక్టర్ ఎన్.లింగయ్య

కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త లింగయ్య

త్రిపురారం, మే 12: యూరియాను అవసరం మేరకే వినియోగించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.లింగయ్య అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రసీదును తీసుకొని భద్రపర్చుకోవాలని సూచించారు. సాగునీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలని, పంట మార్పిడి విధానం పాటించినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కె.సంధ్యారాణి, గట్టు యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ విజయ్‌భాస్కర్, మాజీ సర్పంచ్ కలగాని శ్రవణ్, ఏఈఓ ఎస్‌కే. సమీర్‌పాషా, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

త్రిపురారం, మే 12: మండల కేంద్రంలోని చలివేంద్రం వద్ద సోమవారం బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి 500 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి వివిధ పనులపై వస్తున్న ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శ్యాంసుందర్‌రెడ్డి, కోటిరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ పట్టా పాస్‌బుక్ పోయినవి
ధీరావత్ పాచ్యనాయక్, S/o. మంగ్యా, గ్రా॥కల్లేపల్లి, మం॥దామరచర్ల నాకు సంబంధించిన భూమి పట్టా పాస్‌బుక్ నెం. T28070020248, భూతా నెం. 461 గల ఒరిజినల్ భూమి పట్టా పాస్‌బుక్ కల్లేపల్లి నుండి వాదపల్లికి బైక్‌పై పోవుచుండగా పోయినవి దొరికినవారు సంప్రదించగలరు.
సెల్: 9177671223

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | హుజూర్‌నగర్: 9182777638

కార్మికుల పక్షపాతి నాయిని నరసింహారెడ్డి

● మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నాయిని నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), మే 12 : తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మాజీ మంత్రి దివంగత నాయిని నరసింహారెడ్డి కార్మికుల పక్షపాతి అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం నాయిని నరసింహారెడ్డి జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం నాయిని నిరంతరం కృషి చేశారని కొనియాడారు. రాజకీయాల్లో ఆస్తులకంటే పేరు, గౌరవం సంపాదించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో నాయకులు ముక్కమల బాలయ్య, బొడ్డుపల్లి కృష్ణ, ఆరెకంటి రాములు, పల్లా లోహిత్‌రెడ్డి, మాకం చంద్రమౌళి, చాట్ల రాములు, రేపాని ఇద్దయ్య, మాడెం రాములు, భరత్, లక్ష్మణ్, పొట్ట మధు, జమీర్‌బాబా, రిజ్వాన్, గండూరి లక్ష్మణ్, కొర్ర రాజేశ్, మైనంపల్లి ప్రవీణ్, లక్ష్మీకాంత్, వడ్డ్య గణేశ్, కొర్ర జగదీశ్ పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● దళిత హక్కుల పోరాట సమితి


ఇన్‌చార్జి తాసీల్దార్‌కు వినతిప్రతం అందిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి సభ్యులు

మునుగోడు, మే12 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సమితి ఆధ్వర్యంలో మునుగోడు ఇన్‌చార్జి తాసీల్దార్ నరేశ్‌కు వినతిప్రతం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడం, ప్రభుత్వ పథకాల కేటాయింపులో ప్రాధాన్యం వంటి హామీలు నెరవేర్చడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. దళిత యువతకు రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చాపల శ్రీను, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాశ్‌గౌడ్, ముత్యాలు, ఏర్పులు సురేశ్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణంలోని కంపచెట్ల తొలగింపు

జానిగానాతండాలో క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేసి కొత్త బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

కొండమల్లేపల్లి, మే 12 : మండలంలోని జానిగానితండా గ్రామపంచాయతీలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం పూర్తిగా కంపచెట్లతో నిండిపోవడంతో గ్రామ యువతకు ఆడుకోవడానికి స్థలం లేకుండా పోయింది. ఈ విషయమై ఆదివారం నమస్తే తెలంగాణ దినపత్రికలో 'గ్రామాల్లో ఆటలకు స్థలమేది' శీర్షికన కథనం ప్రచురితమైంది. దాంతో స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు సోమవారం జానిగానితండా గ్రామంలోని క్రీడా పాంగణ మైదానాన్ని జేసీబీతో శుభ్రం చేయించారు. కంపచెట్లను తొలగించి విద్యార్థులు ఆడుకునేందుకు వీలుగా తీర్చి దిద్దారు. విరిగిన బోర్డు సరి చేసి ప్రాంగణంలో ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, మే 12 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 17 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొండా శ్రీనివాస్‌రెడ్డి, ఆలంపల్లి మైసయ్య, చర్క శ్రీను, రాజయ్యచారి, ఆలంపల్లి కృష్ణ, లక్ష్మీనారాయణ, వీరేశం, కొండారు చంద్రశేఖర్, గంగాధర్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం

త్రిపురారం పీహెచ్‌సీలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ సంజయ్, నర్సులు

త్రిపురారం, మే 12: ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని సోమవారం త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మాలోతు సంజయ్, సీహెచ్‌వో మాతంగి వెంకయ్య, సూపర్‌వైజర్లు పుట్ట గోపాల్‌రెడ్డి, కమలమ్మ, నళినీకాంత్, ఏఎన్ఎంలు నూర్జహాన్, లలిత, వీణ, రాములమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలు అందజేత

విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలు అందించిన వెంకటనారాయణ

నకిరేకల్, మే 12 : మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు నల్లగొండకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నూనె జయవెంకటనారాయణ సోమవారం డ్రాయింగ్ పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనుకుంట్ల నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయుడు ఇంద్రకంటి గోవర్ధన్, స్థానికులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీకే విక్రయించాలి : ఏఓ

మునుగోడు, మే 12 : డీలర్లు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను రైతులకు ఎమ్మార్పీకే అందించాలని మండల వ్యవసాయ అధికారి పద్మజ ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండల డీలర్లుతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మినట్లుతే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వానకాలం సీజన్ ప్రారంభం నాటికి రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఫర్టిలైజర్ దుకాణాల వారు దుకాణం వద్ద స్టాక్ వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని సూచించారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

గట్టుప్పల్, మే 12 : వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మండలంలోని వెల్మకన్నె గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు మల్లేశ్ (37) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య తన ప్రియుడితో కలిసి మల్లేశ్‌ను హత్య చేసినట్లు ఆరోపిస్తూ మృతుడి తల్లి వెంకటమ్మ పోలీసులు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గుత్తా వెంకటరెడ్డి తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

మిర్యాలగూడ, మే 12: మండలంలోని తుంగపాడు గ్రామంలో సోమవారం లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి రాములు(80) చెన్నాయిపాలెం గ్రామంలోని తన మనుమరాలి ఇంటికి వెళ్లేందుకు మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు గ్రామంలో ఆటో దిగి రోడ్డు దాటుతుండగా హాలియా నుంచి మిర్యాలగూడకు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. దాంతో రాములు కిందపడిపోగా తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు నాగెల్లి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ఎస్ఐ

తుంగతుర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్న పోలీసులు

మద్దిరాల, మే 12 : వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్ఐ వీరన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పోలీస్ కళాకారులతో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ. 25 వేలు జరిమానాతో పాటు 25 సంవత్సరాలు వరకు లైసెన్స్ రాదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రతీ రోజు వాహనాల తనిఖీ ఉంటుందన్నారు. మైనర్లు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి లైసెన్స్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ సాలయ్య, సిబ్బంది ఉన్నారు.

తుంగతుర్తి : ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల గురించి సోమవారం తుంగతుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల

ఘనంగా లింగమంతుల స్వామికి బోనాలు

కేతేపల్లి, మే 12 : మండల కేంద్రంలో సోమవారం యాదవ కులస్తులు లింగమంతులస్వామి ఆలయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున యువకులు, మహిళలు భేరీ చప్పుళ్లు, గజ్జెల సవ్వడులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణం నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలతో ఆలయం వద్దకు తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా యువకులు, మహిళలు నృత్యాలతో సందడి చేశారు. పండుగకు యాదవులు తమ బంధువులను సైతం ఆహ్వానించడం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం తరలిరావడంతో కేతేపల్లి జనసంద్రమైంది. పండుగ సందర్భంగా ఆలయం వద్ద దుకాణాలు వెలిశాయి. హైవేపై ప్రమాదాలు జరుగకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాహనాలను వన్‌వే మార్గంలో పంపించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు వేడుకల్లో పాల్గొని యాదవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య

ప్రభుత్వ పాఠశాలల కుదింపు సరికాదు

● డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమయ్య, లింగారెడ్డి

రామగిరి, మే 12: తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు ప్రకారం ప్రతి మండలంలో ఆరు ప్రాథమిక, మూడు ఉన్నతపాఠశాలలను కుదించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండలో నిర్వహించిన సంఘం నాయకుడు దివంగత శేషస్మాకర సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరకపోవడానికి గల కారణాలను విద్యా కమిషన్ శాస్త్రీయంగా పరిశోధన చేయలేదన్నారు. కారణాలను విశ్లేషించకుండా పాఠశాలలను మూయడం పరిష్కారం కాదన్నారు. కేవలం విద్యా రంగం నుంచి ప్రభుత్వం తప్పుకోవడం కోసమే ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఏలు మంజూరు చేయాలని, పీఆర్‌సీ ఇవ్వాలని కోరారు. సమావేశంలో డీటీఎఫ్ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల అధ్యక్షులు బి.వెంకటేశం, పబ్బతి వెంకటేశ్వర్లు, ఎన్.లక్ష్మీనర్సింహ, రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు పి.వెంకులు, ఏడుకోండలు, ఖుర్షీద్‌మియా, సత్తయ్య పాల్గొన్నారు.

ఏఎస్‌టీసీ ఫెలోగా ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్

ఎంజీయూ వీసీకి ధ్రువపత్రం అందిస్తున్న ఏఎస్‌టీసీ నిర్వాహకులు

రామగిరి, మే 12: అకడమిక్ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్(ఏటీఎస్‌సీ) హైదరాబాద్ చాప్టర్ గౌరవ ఫెలోగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఎంపిక య్యారు. శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి తన పరిశోధనలతో విశేషమైన కృషికి గుర్తింపుగా ఫెలో గుర్తింపు ఇచ్చారు. సోమవారం ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ హాజరై శాస్త్రవేత్తల సేవలపై మాట్లాడారు. అనంతరం వీసీ అల్తాఫ్ హుస్సేన్‌కు ఏఎస్‌టీసీ నిర్వాహకులు డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా ఫెలోగా నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ఇది ఎంజీయూకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు.

ఎప్‌సెట్‌లో కేఎల్ ఎన్ విద్యార్థుల ప్రతిభ

పావని | అశ్విత | నిత్య | జూహా అంజుం

మిర్యాలగూడ, మే 12: పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు ఎప్‌సెట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో సంద్రాల పవని 5068వ ర్యాంక్, అశ్విత 10389, నిత్య 12,618, ఎం.హాసిత 18,397 ర్యాంక్ సాధించారని, అగ్రికల్చర్ విభాగంలో జూహా అంజుం 3315, అంజుం 11748 ర్యాంక్ సాధించారని పేర్కొన్నారు. కళాశాలకు చెందిన 20 మంది 30వేల లోపు ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులకు చదువుతో పాటు ఐఐటీ, మెడిసిన్, ఇంజినీరింగ్‌లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు పీఎల్ఎన్.రెడ్డి, నరేందర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, చైతన్య, ఆనంద్ సోమవారం అభినందించారు.

గుంతల మయంగా వెలుగుపల్లి..రసూల్‌పురం రోడ్డు

● కంకర తేలి ప్రమాదకరంగా మారిన వైనం
● ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న ప్రయాణికులు

గుంతలమయంగా మారిన రోడ్డు

కంకరతేలి ఉన్న వెలుగుపల్లి రోడ్డు

నల్లగొండ రూరల్, మే12 : నల్లగొండ మండలం వెలుగుపల్లి నుంచి రసూల్‌పురం గ్రామం వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారింది. సుమారు కిలోమీటరు దూరం వరకు కంకర తేలి ప్రమాదకరంగా ఉంది. సుమారు పదేండ్ల క్రితం వేసిన రోడ్డుకు నేటికీ మరమ్మతులు చేపట్టక పోవడంతో తారు పూర్తిగా ఊడిపోయింది. వాహనాల ధాటికి కంకర కూడా పోయి గుంతలు ఏర్పడ్డాయి. దాంతో వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. చేసేది లేక గ్రామస్తులే స్వచ్ఛందంగా గుంతల్లో మట్టి పోస్తున్నారు. వర్షం వస్తే మట్టి కొట్టుకుపోయి మళ్లీ గుంతలుగా మారుతున్నది. వర్షాకాలంలో గుంతల్లో వర్షపు నీరు నిండిపోవడంతో వాహన దారులకు గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.